బీటీ రోడ్డు పనులు ప్రారంభం

బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు టౌన్, ఏప్రిల్ 7 : పట్టణంలోని రైల్వే అండర్ పాస్ నిర్మాణం వద్ద బీటీ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణాలను చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీల పద్మ, నాయకులు వెంకటేశ్వర్లు, ఎజాస్, సాగర్ రెడ్డి, బలరాములు, సురేశ్, పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : జానకిపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అడ్డగూడూరు/మోత్కూరు, ఏప్రిల్ 7 : రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అడ్డగూడూరు మండలంలోని జానకిపురం, చిర్రగూడూరు గ్రామాల్లో, మోత్కూరు మండలంలోని పాటిమట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మోత్కూరు మండలంలోని ముశిపట్ల, దాచారం గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను మండల సమాఖ్య అధికారులు ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగాచారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నిమ్మనగోటి జోజి పాల్గొన్నారు.

మోత్కూరు ఏపీఎం వెంకటేశ్వర్లుకు షోకాజ్ నోటీస్

పాటిమట్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో టెంట్, తాగునీటి వసతులు లేవని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించారు. దాంతో ఏపీఎం పి.వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే మందలించి కలెక్టర్‌కు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో డీఆర్‌డీఓ నాగిరెడ్డి ఏపీఎం వెంకటేశ్వర్లుకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 24 గంటల్లోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించారు.

ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : ప్రజావాణి సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 59 అర్జీలను స్వీకరించామన్నారు. అందులో రెవిన్యూ శాఖకు 38, మున్సిపాలిటీకి 7, జిల్లా పంచాయతీ శాఖకు 7, వైద్య శాఖకు 2, సర్వే ల్యాండ్స్, విద్య, వ్యవసాయ, హౌసింగ్, లీడ్ బ్యాంకు శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జడ్పీ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్

ప్రజారోగ్యంపై అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్ఓ మనోహర్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 7 : తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. ఆరోగ్యకర ఆరంభాలు – ఆశాజనక భవితవ్యాలు అనే నినాదంపై పట్టణంలోని వెటర్నరీ దవాఖానలో జిల్లాలోని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు లక్షల మాతృ మరణాలు, 20 లక్షల నవజాత శిశుమరణాలు సంభవిస్తున్నాయన్నారు. వైద్యారోగ్యం ఎంతో అభివృద్ధి చెందుతున్నప్పటికీ 2030లోపు సాధించాల్సిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో వైద్యం ఎంతో వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుంటే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చునని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శిల్పిని, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ, మాతాశిశు సంరక్షణ అధికారి డాక్టర్ యశోద, శిక్షణ అధికారులు సుమన్ కళ్యాణ్, వీణ, డాక్టర్లు వసంతకుమారి, సత్యనారాయణ, సత్యావతి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకరయ్య

అడ్డగూడూరు, ఏప్రిల్ 7 : మండలంలోని మానాయికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎంపీడీఓ శంకరయ్య సోమవారం పరిశీలించారు. బేస్‌మెంట్ నిర్మాణం త్వరగా పూర్తి చేసి రూ.లక్ష రూపాయల బిల్లు తీసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

కనుముక్కులలో విశ్రాంతి షెడ్ ప్రారంభం

షెడ్డును ప్రారంభిస్తున్న మాజీ జడ్పీటీసీ పుష్పలతామల్లారెడ్డి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 : మండలంలోని కనుముక్కుల గ్రామ శ్మశాన వాటికలో స్వర్గీయ కోట వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.1.30లక్షలతో నిర్మించిన విశ్రాంతి షెడ్‌ను మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకులు కోట పుష్పలత మల్లారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాక నర్సింహయాదవ్, సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు కోట సత్తిరెడ్డి, సామల నర్సిరెడ్డి, ఎలమయాదిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 : 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు ఈ నెలలో చెల్లించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30లోపు ఇంటి పన్నులు చెల్లిస్తే ఐదు శాతం రాయితీ కల్పించబడుతుందన్నారు. ఇంటి పన్ను బకాయిలను సంబంధిత వార్డు అధికారి, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయం కౌంటర్‌లో చెల్లించి రసీదు పొందాలని సూచించారు. ఈ నెలలో చెల్లిస్తే వడ్డీ కట్టాల్సిన అవసరం లేదని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఎండిన ఇంజిన్ బావి

- నాడు జలకళ .. నేడు వెలవెల

గత ఏడాది వేసవిలో నిండుకుండలా దర్శనమిస్తున్న ఇంజిన్ బావి (ఫైల్)

నేడు పూర్తిగా ఎండిపోయిన ఇంజిన్ బావి

రాజాపేట, ఏప్రిల్ 7 : మండలంలోని జాల గ్రామ శివారులో ఎప్పుడూ నీటితో కళకళలాడే ఇంజిన్ బావి పూర్తిగా ఎండిపోయింది. అప్పట్లో ఠాకూర్ యాదగిరిసింగ్ బావి చుట్టూ రాతి కట్టడం, లోపలికి దిగడానికి మెట్ల మార్గం నిర్మాణం చేపట్టారు. అప్పట్లో మండలంలోనే మొదటిసారి బావికి ఆయిల్ ఇంజిన్ బిగించి సాగునీరు అందించడంతో దీనికి ఇంజిన్ బావి అని పేరు వచ్చింది. అప్పట్లో ఊరి ప్రజలు తాగునీటిని ఈ బావి నుంచే తెచ్చుకునేవారు. స్విమ్మింగ్ పూల్‌లా నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వేసవిలో ఈత కొట్టి ఎండ వేడికి ఉపశమనం పొందేవారు. అలాంటి బావి గతేడాది మండుటెండల్లో సైతం నిండుకుండలా దర్శనమిచ్చి సాగునీరు అందించడంతో పంటలు పుష్కలంగా పండాయి. ఈ సారి చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో నేడు నీళ్లు లేక ఒట్టిపోయింది. దాంతో ఇంజిన్ బావి ఆధారంగా సాగయ్యే ఏడెకరాలు పడావు పడి బీడు భూమిగా మారింది. ఇది మండలంలో కరువుకు నిలువెత్తు నిదర్శనం.

యువతి ఆత్మహత్య

మౌనిక (ఫైల్)

చౌటుప్పల్, ఏప్రిల్ 7 : పట్టణంలోని రాంనగర్‌లో అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల వివరాల ప్రకారం.. రాంనగర్ కాలనీకి చెందిన గుండ్ల రామచంద్రయ్య, లక్ష్మమ్మ దంపతుల కూతురు మౌనిక (25) గతంలో అభిల్ నేత్రాలయంలో రిసెప్షనిస్ట్‌గా పనిచేసింది. ఆమెకు గత ఏడాది నుంచి ఎర్ర రక్తకణాలు తగ్గుతూ పెరుగుతూ ఉండడంతో నీరసంగా ఉండేది. దీంతో నాలుగు నెలల నుంచి పని మానేసి ఇంటి వద్దే ఉంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నది. ఆమె తండ్రి రామచంద్రయ్య పండ్ల వ్యాపారం చేస్తుండగా.. సోమవారం మధ్యాహ్నం తల్లి లక్ష్మమ్మ ఇంటి నుంచి వెళ్లి ఆయనను భోజనం చేసేందుకు ఇంటికి పంపించింది. ఆయన ఇంటికి వచ్చేసరికి తలుపులు వేసి ఉండడంతో కూతురును పిలిచినా పలుకలేదు. తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లిచూడగా ఆమె ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకొని విగత జీవిగా ఉంది. చుట్టుపక్కల వారి సహాయంతో కిందికి దింపి స్థానిక ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

బట్ట సంచులు వాడాలి

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 7 : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించి బట్ట సంచులను వాడాలని బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు చుంచు నాగరాజు అన్నారు. నిత్యావసర సరుకుల కొనుగోలు కోసం కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కోప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో అందజేసిన బట్ట సంచులను సోమవారం బీఆర్ఎస్‌వీ నాయకులు అంగడి ప్రదేశంలో కొనుగోలుదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ పట్టణ అధ్యక్షుడు గడ్డం సతీశ్‌గౌడ్, నాయకులు నవీన్, సైదులు, రాజు, కృష్ణ, వినయ్, నరేశ్, యూనస్, మత్స్యగిరి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా గాలయ్య

రామన్నపేట, ఏప్రిల్ 7 : రామన్నపేట లయన్స్ క్లబ్ ఎన్నికలు సోమవారం గుర్రం ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా బోయ గాలయ్య, ప్రధాన కార్యదర్శిగా పసకంటి భాస్కర్‌రావు, కోశాధికారిగా ఎండీ ఉస్మాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూల సిద్ధప్ప ఎలక్షన్ అధికారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో యాపల కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, కళ్లెం అనంతరెడ్డి, బొడ్డు వెంకటేశం, అనువర్ణాదేవి, గంట్ల నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గుట్ట డిప్యూటీ తాసీల్దార్‌గా సత్యనారాయణ

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 7 : యాదగిరిగుట్ట డిప్యూటీ తాసీల్దార్‌గా మాదాసు సత్యనారాయణ నియమితులయ్యారు. అడ్డగూడూరు డీటీగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న నరసింహారావు అడ్డగూడురుకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గుట్ట క్షేత్రంలో విధులు నిర్వర్తించే భాగ్యం కలుగడం సంతోషంగా ఉందన్నారు.

మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్, ఏప్రిల్ 7 : హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 15న మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం చౌటుప్పల్ పట్టణంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రమనగోని శంకర్, తాడూరి పరమేశ్, గోద మల్లికార్జున్ గౌడ్, చిలుకల శ్రీనివాస్ యాదవ్, ఉష్కాగుల నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మోత్కూరు, ఏప్రిల్ 7 : రజక సంఘం మోత్కూరు మున్సిపాలిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూసంపెల్లి యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి యాకయ్య, సహాయ కార్యదర్శిగా కూసంపెల్లి సోమనర్సయ్య, కోశాధికారిగా కూసంపెల్లి కృష్ణ, యూత్ కన్వీనర్లుగా బొడ్డుపల్లి సతీశ్, కూసంపెల్లి ఉపేందర్, సలహాదారులుగా బొడ్డుపల్లి మైసయ్య, వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డుపల్లి రాములమ్మ, అంజమ్మ, సుభద్ర, కూసంపెల్లి లక్ష్మి, బుగ్గమ్మ, అంజమ్మ ఎన్నికయ్యారు.

ఆరోగ్య సూత్రాలపై అవగాహన

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 7 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా సమైక్య కార్యాలయంలో పారాలీగల్ వలంటీర్ కానుగంటి శ్రీశైలం సోమవారం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు స్థానికంగా ఉన్న ప్రభుత్వ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఎం కిరణ్, చంద్రస్వామి, మానస, పావని, శిరీష, మహేశ్వరి, శ్యామల పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు

వలిగొండ, ఏప్రిల్ 7 : మండలంలోని సంగెం గ్రామ పరిధిలోని భీమలింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వీలు లేకుండా పేరుకుపోయిన గుర్రపు డెక్కాకును గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త సుర్కంటి ముళీధర్‌రెడ్డి సహకారంతో సోమవారం తొలగించారు. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు మూసీ నదిలో కొట్టుకొచ్చిన గుర్రపు డెక్కాకు భీమలింగేశ్వర స్వామి వద్దకు వెళ్లే మార్గాన్ని కప్పివేయడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల ఇక్కట్లు తొలగించడానికి గుర్రపు డెక్కాకు తొలగించిన మురళీధర్‌రెడ్డికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : మండల వ్యాప్తంగా ఉన్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి, ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 259లోని 331 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం శాఖ సభ్యురాలు కొండ హైమావతి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలు, దళితులు, గిరిజనులు, వెనుకబడ్డ తరగతులకు చెందిన ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు పోవాలంటే భూమి కీలకమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయినా నేటికీ సెంటు భూమి లేని పేదలు, దళితులు, గిరిజనులు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములను పేదలకు పంచకుంటే ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలు పాతి పంపిణీ చేస్తామని హెచ్చరించారు. సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు అశోక్, నాగమణి, కృష్ణ, లక్ష్మయ్య, మల్లయ్య, కుమారి పాల్గొన్నారు.

గ్రామాల్లో కుక్కల బెడదను నివారించాలి : జీఎంపీఎస్

ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : గ్రామాల్లో కుక్కల బెడదను తొలగించి, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గొర్లకాపరుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గొర్రెలు, మేకల పెంపకందారులకు గ్రామాల్లోని ప్రభుత్వ భూముల్లో గొర్ల షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. సీజన్‌లో వచ్చే రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని కోరారు. జీవాలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయాలని, ప్రభుత్వ చెరువు శిఖం భూముల్లో తుమ్మ చెట్లను మేపుకోవడానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. అమ్మ తల్లి టీకాలు వేయించాలని, గొర్రెల పంపిణీ పథకాన్ని వెంటనే పూర్తి చేయాలని, పెంపకందారులకు ప్రభుత్వ బీమా రూ.10 లక్షలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి పాక జహంగీర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెపురం బాలనర్సింహ, నాయకులు రాజలింగం, బాలేశ్వర్, అశోక్, యాదగిరి, కృష్ణ, శ్రీశైలం పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

ఎంపీడీఓకు వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

బొమ్మలరామారం, ఏప్రిల్ 7 : గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను 2వ పీఆర్‌సీ పరిధిలోకి తెచ్చి కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలన్నారు. జీఓ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, అర్హులైన వారికి ప్రమోషన్లు, రూ.5లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీపతి బాలరాజు, కొండమడుగు బాలయ్య, మల్యాల స్వామి, ఊట్ల యాదగిరి, సాయిలు, పున్నమ్మ పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి : సీఐటీయూ

కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

భువనగిరి కలెక్టరేట్, ఏప్రిల్ 7 : అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. అంగన్‌వాడీ ఆయాలు, టీచర్లతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినా ఇచ్చిన మాట అమలు చేయలేదని విమర్శించారు. జిల్లాలో వంద మంది ఆయాలు, టీచర్లు రిటైర్మెంట్ అయి సంవత్సరం కావస్తున్నా బెనిఫిట్స్ చెల్లించలేదని తెలిపారు. తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుంటే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు రమాకుమారి, నాయకులు చంద్రకళ, లలిత, లక్ష్మి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బారికేడ్లు ఏర్పాటు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 : పట్టణంలోని మార్కండేయనగర్, ప్రకాశ్‌నగర్ కాలనీల్లో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదాలు జరుగకుండా టీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయంతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ చైర్మన్ తడక రమేశ్ సోమవారం వాటిని ప్రారంభించి మాట్లాడారు. మార్కండేయనగర్, ప్రకాశ్‌నగర్ కాలనీలో ప్రమాదాలను అరికట్టేందుకు భద్రత చర్యలు చేపట్టామని, వాహనదారులు, ప్రయాణికులు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగ భానుమతి, కో ఆప్షన్ సభ్యుడు జల్లి నర్సింహ, నాయకులు అంకం పాండు, మెరుగు శశికళ, గుండు రాజేశ్వరి, గుర్రం హేమలత పాల్గొన్నారు.

కొలనుపాకలో బత్తాయి తోట దగ్ధం

కొలనుపాకలో కాలిపోయిన బత్తాయి చెట్లు

ఆలేరు రూరల్, ఏప్రిల్ 7 : మండలంలోని కొలనుపాకలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి బత్తాయి తోట దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కొలనుపాక నుంచి శ్రీనివాసపురం క్రషర్‌కు వెళ్లే 11కేవీ విద్యుత్ వైర్ తెగిపోయి జైన్ జితేందర్‌కు చెందిన బత్తాయి తోట పెన్సింగ్ మీద పడడంతో మంటలు చెలరేగాయి. తోటలో ఎండు గడ్డి ఉండడంతో ఆరు ఎకరాలకు మంటలు వ్యాపించి సుమారు 380 బత్తాయి చెట్లు కాలిపోయాయి. తీవ్రంగా నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నాడు.

వైభవంగా సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం

సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం నిర్వహిస్తున్న పురోహితుడు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 7 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి అనుబంధ పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా యాగ మండపంలో ఉదయం అభిషేకం, అష్టోత్తర శతనామార్చనలు చేపట్టారు. అనంతరం శ్రీరాముడి పట్టాభిషేకం జరిపారు. సాయంత్రం సీతారామ హనుమత్ మూర్తులకు సహస్రనామార్చనలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్బల భాస్కర్‌శర్మ, ఆలయ అర్చకులు, పురోహితులు, పండితులు పాల్గొన్నారు.

అభినవ యూత్‌కు ఉత్తమ సామాజిక సేవ అవార్డు

రవీందర్‌కు అవార్డు అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 7 : హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికాగ్నిషన్ కౌన్సిల్ సంస్థ సోమవారం నిర్వహించిన గ్లోబల్ ఎక్స్